

## ఏరియా జి.ఎం కార్యాలయంలో డ్రైవర్స్ రెస్ట్ హాల్ ప్రారంభం

**భద్రాద్రి కొత్తగూడెం, మే 21:** కొత్తగూడెం ఏరియా జి.ఎం కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన డ్రైవర్స్ రెస్ట్ హాల్ ను ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు ప్రారంభించారు. డ్రైవర్లకు మెరుగైన సౌకర్యాలు, విశ్రాంతికి అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు ఈ రెస్ట్ హాల్ ను ఆధునిక సదుపాయాలతో ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. నూతన రెస్ట్ హాల్ లో డ్రైవర్లకు సౌకర్యవంతమైన సీటింగ్, విశ్రాంతికి అనుకూలమైన వాతావరణం కల్పించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా డ్రైవర్లు మాట్లాడుతూ తమ కోసం ప్రత్యేకంగా ఆధునిక సౌకర్యాలతో రెస్ట్ హాల్ ఏర్పాటు చేసిన జి.ఎం ఎం. షాలెం రాజుకి, సిబ్బంది సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ఎస్.ఓ.టు జి.ఎం కోటిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం (సివిల్) రామకృష్ణ, ఏజీఎం (ఫైనాన్స్ ) బీభత్స , వికేసిఎం ప్రాజెక్టు ఆఫీసర్ నరసింహారావు, డి.వై.ఎస్.ఇ రాజారాం , పర్సనల్ మేనేజర్ ఎల్ .తిరుపతి ,సీనియర్ పిఓ ఎం. మురళి , ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ , (ఎస్ సీ/ఎస్ టీ వెల్ఫేర్ జనరల్ సెక్రెటరీ) అంతోటి నాగేశ్వరరావు, ఇతర అధికారులు,యూనియన్ నాయకులు , డ్రైవర్స్ పాల్గొన్నారు.

# తాగునీటి పైపులైన్ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

**కూకట్‌పల్లి, మే 21 (జనం వార్త) :** కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ వివేకానందనగర్, జనప్రియనగర్ లలో రూ.26 లక్షల రూపాయల వ్యయం తో చేపట్టనున్న తాగునీటి పైప్ లైన్ పనులకు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గురువారం ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంతో నీటి సరఫరా తక్కువగా అవుతున్నట్లు నా దృష్టికి వచ్చిందని, సమస్యను పరిష్కరించే దిశగా నూతన పైపులను ఏర్పాటు చేస్తున్నట్లు అయన తెలిపారు. గతంలో ప్రారంభమైన పలు అభివృద్ధి పనులు ఇప్పటికీ నత్త నడకన సాగుతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచిన అభివృద్ధి పనులలో తీవ్ర జాప్యం చేస్తున్నారని ఆవేదనఆయన వ్యక్తం చేశారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్, మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు మహమ్మద్ గౌసుద్దీన్,బిఆరెస్





డివిజన్ అధ్యక్షులు ఐలయ్య, వాటర్ వర్క్స్ అధికారులు పాల్గొన్నారు

### బాలాజీనగర్‌లో అభివృద్ధి పనులు పరిశీలన

బాలాజీ నగర్ డివిజన్ పరిధిలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గురువారం పరిశీలించారు. రెయిన్బో విస్టా అపార్ట్మెంట్ సముదాయం వద్ద నిర్మిస్తున్న ఎస్ టి పి ప్లాంట్ ను పరిశీలించి త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. నగరంలోని చెరువులను శుద్ధి చేయాలన్న సంకల్పంతో బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో వందల కోట్ల రూపాయలతో ఫతేనగర్, కూకట్పల్లి, బాలాజీ నగర్ కేపిహెచ్ బి డివిజన్ లలో ఎస్ టి పి ప్లాంట్ల నిర్మాణ పనులు చేపట్టామన్నారు. ఇప్పటికే కొన్ని ఎస్ టి పి ప్లాంట్లు పూర్తి అయి ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని, త్వరలో మిగతావి పూర్తయి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, టిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, సిఎంసి టౌన్ ప్లానింగ్, వాటర్ వర్క్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వనపర్తిలో ఎస్‌వీ న్యూరో సర్జరి హాస్పిటల్ ప్రారంభం

- ప్రజలకు అందుబాటులో న్యూరో వైద్య సేవలు
- ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభోత్సవం

**వనపర్తి ,మే 21:** వనపర్తి పట్టణంలో ఆధునిక వైద్య సేవలను ప్రజలకు అందించేందుకు ఏర్పాటు చేసిన "ఎస్‌వీ న్యూరో సర్జన్ హాస్పిటల్" ను స్థానిక ఎమ్మెల్యే ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ఆస్పత్రి సేవలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. ముఖ్యంగా న్యూరో సంబంధిత వ్యాధుల చికిత్స కోసం హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని తెలిపారు. ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆస్పత్రి యాజమాన్యానికి సూచించారు. హాస్పిటల్‌లో ఆధునిక వైద్య పరికరాలు, అనుభవజ్ఞులైన వైద్యులు, అత్యవసర సేవలు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. మెదడు, నరాల సంబంధిత సమస్యలకు ప్రత్యేక చికిత్స అందించనున్నట్లు పేర్కొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైద్యులు, ఆస్పత్రి సిబ్బంది, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎమ్మెల్యేను ఆస్పత్రి యాజమాన్యం శాలువాతో సన్మానించింది.

# కూకట్‌పల్లిలో రాజీవ్‌గాంధీకి ఘన నివాళి

**పలు ప్రాంతాలలో వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు**

**కూకట్‌పల్లి, మే 21, (జనం వార్త) :** దివంగత మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని కూకట్ పల్లి నియోజకవర్గం లోని పలు ప్రాంతాలలో కాంగ్రెస్ నాయకులు వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. నియోజకం పరిధిలోని కెపిహెచ్ బి కాలనీ, మలేషియన్ టౌన్ షిప్, బాలానగర్ చౌరస్థాలలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై రాజీవ్





గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ దేశంలో దేశంలో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత రాజీవ్ గాంధీదే అన్నారు. పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పాలన సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



## ఏజెన్సీలో గౌడలకు అన్యాయం

- గౌడ కులస్తులకు ఏజెన్సీలో సోసైటీ హక్కులు కల్పించాలి
- ములుగు జిల్లా గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు తోటకూరి శ్రీకాంత్ గౌడ్

**ములుగు, మే 21:** తెలంగాణ బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసి ములుగు జిల్లాలో గౌడ కులస్తులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తెలంగాణ గౌడ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు తోటకూరి శ్రీకాంత్ గౌడ్ వినిపించారు.తెలంగాణ రాష్ట్రంలో కొన్ని మండలలో 5వ షెడ్యూల్ ప్రాంతంలో ములుగు జిల్లాలో 5వ షెడ్యూల్ 1/70 యాక్ట్ అమలులో ఉనాపటికిని గతంలో గీత వృత్తిదారులకు సొసైటీలు ఉండేవి కానీ ఇప్పుడు సోసైటీలు లేకపోవడం వల్ల గీత కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ములుగు జిల్లా గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు తోటకురి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. రాష్ట్ర బిసి శాఖ మంత్రి పొనం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. సొసైటీలు లేకపోవడంతో గీత కార్మికులు ప్రమాదవశత్తు ఏమైనా జరిగినప్పుడు ప్రభుత్వ పరమైన లబ్ధిలు ఉపాధి అవకాశాలు మరియు వృత్తి పరిరక్షణ అందడం లేదని వారు తెలిపారు. గౌడ కులస్తుల జీవనోపాధికి ఆధారమైన గీత వృత్తిని పరిరక్షించేందుకు నిలిచిపోయిన గీత కార్మికుల సొసైటీలు వెంటనే పునరుద్ధరించాలని గీత కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకెళ్లి గౌడ కులస్తులకు ఏజెన్సీ మండలలో ప్రత్యేకమైనా జీవో ను చేసి న్యాయం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నీ బిసి వెల్పర్ శాఖ మంత్రి ని ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గౌడ కులస్తుల నుండి వారికీ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ గౌడ్ సుదర్శన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ కేసుల పరిష్కారమే ప్రాధాన్యం

**శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ లేదు : సీపీ గౌష్ ఆలం**

**కరీంనగర్, మే 21:** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పెండింగ్ కేసులను వేగంగా పరిష్కరించి, ప్రజలకు మరింత భద్రత కల్పించే దిశగా అధికారులు పనిచేయాలని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం స్పష్టం చేశారు. గురువారం కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ నేర సమీక్షా సమావేశంలో ఆయన అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. పాత కేసులు, ముఖ్యంగా ఆస్తి నేరాలు, మహిళలపై అఘాయిత్యాలు, పోక్సో కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని సూచించిన సీపీ, ప్రతి కేసులో బాధితులకు న్యాయం జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. రైతుల ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు తలెత్తకుండా రెవెన్యూ శాఖతో సమన్వయం చేసుకోవాలని చెప్పారు. నగరంలో 'విజిబుల్ పోలీసింగ్' మరింత పెంచాలని, రాత్రింబవళ్లు పెట్రోలింగ్ నిర్వహించి నేరాలకు అడ్డుకట్ట వేయాలని ఆదేశించారు. డయల్–100కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించాలని పేర్కొన్నారు. రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్ల కదలికలపై నిఘా ఉంచి, అవసరమైతే ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని సూచించారు. హోటళ్లు, లాడ్జీలలో గుర్తింపు పత్రాలు పరిశీలించిన తర్వాతే గదులు అద్దెకు ఇవ్వాలని, నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఇటీవల జరిగిన ఘటనల నేపథ్యంలో కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న నేపాలీ కార్మికుల వివాలను నమోదు చేయాలని తెలిపారు. బ్యాంకులు, జ్యువెలరీ షోరూమ్‌లలో భద్రతా చర్యలను సమీక్షించి, సెక్యూరిటీ ఆడిట్ నిర్వహించాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, నంబర్ ప్లేట్ లేని వాహనాలపై ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టాలని, ప్రజల్లో సైబర్ నేరాలపై అవగాహన పెంచాలని పిలుపునిచ్చారు. రానున్న బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, పశువుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. కమిషనరేట్ వ్యాప్తంగా మరిన్ని సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు ఇప్పటికే ఉన్న కెమెరాలు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్, అదనపు డీసీపీ వెంకటరమణ, పలువురు ఏసీపీలు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## సెంట్రింగ్ కార్మికుల సమ్మెకు ఎమ్మెల్యే మద్దతు

**కూకట్‌పల్లి, మే 21( జనం వార్త ):** భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారించాలని కార్మికులు చేపట్టిన సమ్మెకు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తన సంపూర్ణ మద్దతు తెలిపారు. గురువారం కూకట్ పల్లి లోని ఏవిబి పురం సెంట్రింగ్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో సెంట్రింగ్ కార్మికుల పాత్ర ఎంతో కీలకమన్నారు. కార్మికులకు ప్రమాదవశాత్తు ఏదైనా జరగరాని





సంఘటన జరిగినప్పుడు నిరుపేద కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మికులకు తప్పని సరిగా బీమా సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. సెంట్రింగ్ కార్మికుల సమస్యలను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దృష్టికి తీసుకెళ్తానని , బిఆర్ఎస్ పార్టీ సెంట్రింగ్ కార్మికులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో సెంట్రింగ్ కార్మికులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

**ములుగు, మే 21:** గురువారం ఏటూరునాగారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య సమక్షంలో రాజీవ్ గాంధీ 35 వర్ధంతి చేపట్టడం జరిగింది.మన భారత దేశ చరిత్ర లో అత్యంత పిన్న వయస్కుడు అయినా ఆరవ ప్రధాన మంత్రి మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ను ప్రవేశపెట్టిన నేత గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీరాజ్ శాఖ కు అధికారాన్ని ప్రవేశ నేత రాజీవ్ గాంధీ అని వారు అన్నారు.వికృందికరెంచెందేందుకు 64 వ రాజ్యాంగ సవరణ చేసిన మహా నాయకులు మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ ఏటూరునాగారం మండల కేంద్రతో పాటుగా అన్ని గ్రామ పంచాయతి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందనీ మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## శాస్త్ర సాంకేతికతతో పంటల అభివృద్ధి

**రైతు విజయం వైపు శాస్త్రీయ అడుగులు**



**అశ్వారావుపేట, మే 21:** వ్యవసాయ కళాశాల ఆశ్వారావుపేట అసోసియేట్ డీన్ డా. జె. హేమంత కుమార్ ఆధ్వర్యంలో అల్లిగూడెం గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని శాస్త్రవేత్తలు డా. ఐ. వీ. శ్రీనివాస్ రెడ్డి, డి. స్రవంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. ఐ. వీ. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పంట మార్పిడి వలన చీడపీడలు, కలుపు మొక్కలను నిర్మూలించుకోవచ్చని అన్నారు. అలాగే ఆయిల్ పామ్ మరియు ఇతర ఉద్యాన పంటలలో సేంద్రియ వ్యవసాయ పద్ధతులను గురించి వివరించారు. మల్చింగ్ విధాన్ని ఉపయోగించి నీటిని ఆదా చేసుకోవాలని తెలియజేశారు. శ్రీమతి డి. స్రవంతి మాట్లాడుతూ యూరియాను తగ్గించి వాడుకోవాలని, సేంద్రియ ఎరువులు వేయడం ద్వారా నేలలోని సూక్ష్మజీవుల సంఖ్య పెరిగి తద్వారా నేల గుల్లగా మరి ఎక్కువ నీరు, పోషకాలను మొక్కకి అందిస్తుందని అన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు ప్రతిపాదించిన ఆరు అంశాలను శాస్త్రవేత్తలు రైతులకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ విస్తరణ అధికారి సతీష్, గ్రామపంచాయతీ సెక్రటరీ స్వతంత్ర తేజ, గ్రామ సర్పంచ్ కుంజ శ్రీను, ఉప సర్పంచ్ కేరం మంగ, విద్యార్థులు మరియు రైతులు పాల్గొని విజయవంతం చేశారు.

## ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్‌కు దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా సంక్షేమాధికారి ఇ.పి. ప్రేమలత**



**ములుగు, మే 21:** ప్రతిభావంతులైన 5–18 సంవత్సరాలలోపు బాల బాలికల నుండి ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డుల కోసం 2026 జులై 31వ తేదీలోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ములుగు జిల్లా సంక్షేమాధికారి ఇ.పి. ప్రేమలత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా సంక్షేమ అధికారి ఇ.పి.ప్రేమలత మాట్లాడుతూ ధైర్య సాహసాలు నూతన ఆవిష్కరణలు సామాజిక సేవ పర్యావరణం క్రీడలు కళలు సంస్కృతి శాస్త్ర సాంకేతిక రంగాల్లో అసమాన ప్రతిభ కనబరిచిన బాలలు ఈ అవార్డులకు అర్హులని వారు పేర్కొన్నారు. దరఖాస్తులను పిల్లలు స్వయంగా గానీ వారి తల్లిదండ్రులు సంబంధీకులు పౌరులు గానీ సమర్పించవచ్చని ఇ.పి.ప్రేమలత అన్నారు. అలాగే పిల్లల హక్కులు సంరక్షణ కోసం కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థలు కూడా అర్హులైన పిల్లల తరపున దరఖాస్తు చేయవచ్చని సూచించారు.దరఖాస్తులు కేవలం ఆన్‌లైన్ విధానంలో మాత్రమే స్వీకరిస్తారని అర్హులైన వారు https://awards.gov.in వెబ్‌సైట్‌లో 2026 జులై 31లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తులకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం బాల రక్ష భవన్ బి ఆర్ బి ములుగును సంప్రదించవచ్చని లేదా 8639601782, 9440615158 ఫోన్ నంబర్లకు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని జిల్లా అధికారి అయినా ఇ. పి. ప్రేమలత అన్నారు.

